# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఏలేశ్వరం

ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ అనుబంధ సంస్థ
కాకినాడ జిల్లా - 533429.
సెల్ : 94922 60511, 97039 70484, 97002 03004

నమస్తే అండీ :

నేను డా॥ డి. సునీత, మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరంలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతను నిర్వహిస్తున్నాను. ముందుగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఏలేశ్వరం పరిసర ప్రాంత ప్రజలకు నా తరుపున మరియు మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తరుపున ఈ కళాశాల 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భముగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ 15 సంవత్సరాలలో ఈ సంస్థ ఎన్నో వందల మందికి విద్యనందించి వారు విద్యావేత్తలుగా, అనేక రంగాలలో విజేతలుగా, సమాజంలో గౌరవ ప్రధానమైన స్థానంలో నిలబడటానికి ఎంతో కృషి చేసింది అని చెప్పుటందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఇటువంటి సంస్థలో పని చేస్తున్నందుకు నాకు, ఈ ప్రాంత విద్యార్థులకు బోధిస్తున్నందుకు మా అధ్యాపక బృందంకి చాలా గర్వంగా కూడా ఉంది.

అందుకు నిదర్శనమే 2022-23 సంవత్సరంలో మా విద్యార్థులు సాధించిన మార్కులు




వీరు మాత్రమే కాకుండా 75% కన్నా ఎక్కువ సాధించిన వారు 46 మంది, 60% పైగా సాధించి ఫస్ట్‌క్లాస్ సాధించిన వారు 54 మంది వీరితో పాటు పరీక్ష రాసిన మొత్తం విద్యార్థులలో 79% పాస్ పర్సంటేజ్‌తో మా విద్యార్థులు విజయ ఢంకా మోగించారు.

మీరు అనుకోవచ్చు చదువు తప్ప ఇంకేమి ఉండదా అని, ఒక ప్రిన్సిపాల్‌గా చెప్పున్న ఇది గవర్నమెంట్ కాలేజ్, ఇక్కడ చదువుతో పాటు, నిన్ను ఇక్కడ ఆటలతో కాలేజ్ స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రోత్సహిస్తాం. సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. విజ్ఞాన యాత్రలు ఉంటాయి. నువ్వు కాంపిటేటివ్ ఎగ్జామ్ రాయడానికి మరియు విజేతగా నిలవడానికి కావలసిన గైడెన్స్ కూడా ఇస్తాము. మీరు చివరి సంవత్సరం చదువుతున్నప్పుడే జాబ్ వచ్చే విధంగా మీకోసం జాబ్ మేళా ని కూడా ఏర్పాటు చేస్తాం.



విద్యార్థులు ఆడుకోవడానికి సువిశాలమైన ఆట ప్రాంగణం కలదు



అన్ని వసతులతో కూడిన ల్యాబ్ సౌకర్యం కలదు



విజ్ఞానం కోసం 1000కు పైగా పుస్తకాలతో గ్రంథాలయం కలదు




విజ్ఞాన యాత్రలో విద్యార్థులు




కాలేజ్ వార్షికోత్సవం సందర్భంలో విద్యార్థుల కోలాహలం



కాలేజ్‌లో నిర్వహిస్తున్న జాబ్ మేళా

ఇంక చివరగా నేను, మా అధ్యాపక బృందం చెప్పున్న మాట ఏంటంటే

**నమ్మి మా వైపు ఒక అడుగు వేయండి... మీ లక్ష్యానికి చేర్చుటలో మీతో పాటు మేము వంద అడుగులు వేస్తాం.**



**అందిస్తున్న కోర్సులు :**

- **B.Sc (Mathematics Minor Computers)**
- **B.Sc (Botany Minor Chemistry)**
- **B.A (Economics Minor History)**
- **B.Com (Computers)**